నిర్మాణాత్మక మూల్యాంకనం - 2 - 2023 - 24
ప్రథమ భాష - తెలుగు

20

తరగతి : 7] (గరిష్ఠమార్కులు : 20) [సమయం : 45 ని॥

విద్యార్థి పేరు : .... క్రమ సంఖ్య : ....

I. అవగాహన - ప్రతిస్పందన : (4 మార్కులు)

అ) క్రింది గద్యం చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. 1 x 4 = 4

చేతిలో అనువుగా ఒదిగి ఒక విషయానికి సంబంధించిన వివరణను ఇచ్చే కాగితాన్ని కరపత్రం అనవచ్చు. ఒక సమాచారాన్ని లేదా ప్రత్యేక అంశాలను అందరికీ తెలపడమే కరపత్రం ప్రధాన ఉద్దేశం. కరపత్రంలో సాధారణంగా వాడుక భాష ఉంటుంది. కరపత్రం మనిషి భావ స్వేచ్ఛకు సంకేతం.

1. కరపత్రం ప్రధాన ఉద్దేశం ఏమిటి ?
2. కరపత్రం అంటే ఏమిటి ?
3. సాధారణంగా కరపత్రాల్లో ఏ భాష ఉంటుంది ?
4. పై పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (12 మార్కులు)

ఆ) క్రింది ప్రశ్నలకు నాలుగు లేక ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి. 2 x 2 = 4

2. చిన్ని కృష్ణుడు ఎలాంటి ఆభరణాలు ధరించాడు ?
3. "మర్రిచెట్టు" పాఠ్యభాగ రచయిత గురించి మీకు తెలిసిన విషయాలు రాయండి.

ఇ) క్రింది వానిలో ఏదేని ఒక ప్రశ్నకు 8 లేక 10 వాక్యాలలో సమాధానం రాయండి. 1 x 8 = 8

4. చిన్ని శిశువు పాఠ్యభాగ సారాంశాన్ని సొంతమాటల్లో రాయండి.

(లేదా)

మర్రిచెట్టు తనకు - గ్రామానికి ఉన్న సంబంధాన్ని చెప్పిన విధానాన్ని మీ మాటల్లో రాయండి.

III. భాషాంశాలు : (4 మార్కులు)

ఈ) క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. 4 x 1 = 4

5. పిల్లలు అవ్వ కాయమునకు ధూళి దులిపి గాయమునకు కట్టు కట్టారు. (పర్యాయపదాలు రాయండి)
6. శరీరంలో సత్తువ ఉండాలంటే పోషకాహారం తీసుకోవాలి. (ప్రకృతి పదం రాయండి)
7. దూత + ఇతడు (పదాలను కలిపి రాయండి)
8. నరసింహులు గోలచేసి గూళ్ళలోని పక్షులను బయటకు తోలేవాడు. (వాక్యంలోని కర్మను గుర్తించి రాయండి)